ఆనందముగా ఉండెదము । స్వాగతమండీ ।

చాచా నెహ్రూ మా నేస్తం
ఎర్ర గులాబి మాకిష్టం
శాంతి కపోతం ఆదర్శం
హరివిల్లే మా ఆనందం । స్వాగతమండీ ।








# పిల్లలు ఇళ్లలో ఏం చేయాలి

"పిల్లలు ఇళ్లలో ఏం చేయాలి?"

అరవకూడదు - చెవులు గింగురుమంటాయి.
ఎగరకూడదు - ఇంట్లో బండలు పగిలిపోతాయి.
కొట్టుకోకూడదు - దెబ్బలు తగులుతాయి.
పరుగులు తీయకూడదు - పడతారు.
తినకూడదు - ఎప్పుడూతింటూనే ఎలాగ?
ఆడుకోకూడదు - విలువైన వస్తువులు పగిలిపోతాయి.
ఏడవకూడదు - పెద్దవాళ్లకు నచ్చదు.
గట్టిగా నవ్వకూడదు - అలవాటైపోతే కష్టం.

"మరి పిల్లలు ఇళ్లలో ఏం చేయాలి?"

కదలకుండా కూర్చోవాలి - బండరాళ్లలాగా

ఎప్పుడూ పుస్తకాలు ముందు వేసుకోవాలి - పెద్దవాళ్ళకు అవే ఇష్టం.

నిర్ణయించిన సమయాల్లోనే టివి చూడాలి; చెప్పిన ఛానెళ్లే చూడాలి.

- అలా చేసేవాళ్లు ఎవరూ దొరక్కపోయినా సరే, మనకు మనమే ఆదర్శం కావాలి.

ఇంకా అక్కడే ఉన్నాం అందరం.




వీటన్నిటికీ చాలాభిన్నంగా చెప్పాడు గిజుభాయి బడేకా, **1920 లో:**

- కాయితాల్ని కత్తిరించాలి - కత్తెరతో: చాలా మజా వస్తుంది. రకరకాల ఆకారాల్లో చిల్లులు వస్తై!
- అగ్గిపుల్లల్తోటీ, అగ్గిపెట్టెల్తోటీ నిర్మాణాలు: భలే ఇళ్లు కట్టొచ్చు!
- కొయ్య ఇటుకలతో నిర్మాణాలు: రోడ్లు, ఇళ్లు, వంతెనలు, ఇంకెన్ని





# స్వాగతమండీ

*రచన మరియు స్వరకల్పన: కె. గంగమ్మ, ఉపాధ్యాయురాలు, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.*

*గానం: ప్రవీణ, ఎ.ఎస్.నందన, డి.రజని, చెన్నకేశవ రెడ్డి, మల్లికార్జున(మూడవ తరగతి), పి.హర్షవర్ధన్ రెడ్డి (రెండవ తరగతి), టింబక్టుబడి.*

*డప్పు: పి.పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి.*



స్వాగతమండీ స్వాగతం
చిన్నిపిల్లల స్వాగతం
మృదువుగ ఇచ్చే స్వాగతం
ముద్దులుఒలికే స్వాగతం
। స్వాగతమండీ ।

చిన్ని పిల్లలమొచ్చినాము
ఆటలు బాగా ఆడెదము
పాటలుకూడా పాడెదము
ఆటలుపాటలతో మేము

ఓ భారత పతాక శాంతి సౌభాగ్యరేఖ

శిరసెత్తుగగనంబుదాక
శిరయసము దశదిశలు ప్రాక
నువు నడుచు దారులలో అడ్డుకనరాక
నీకెవరు లోకమున శత్రువులు లేక
ఈగాలి ఈ నీరు సోకునందాక
ఏభయము లేక ప్రజ జీవించునుగాక

శిరసెత్తుగగనంబుదాక
చిరయశము దశదిశలు ప్రాక
ఓ భారత పతాక శాంతి సౌభాగ్యరేఖ
శాంతి సౌభాగ్యరేఖ శాంతి సౌభాగ్యరేఖ





తయారౌతాయో!

- చిత్రాలు చూడటం, చిత్రాల్ని గీయటం: చిత్ర కళ మనకు వచ్చు!
- మట్టితో ఆటలు: ఎన్నెన్ని బొమ్మలు చేయొచ్చో!
- కాయితం- గుండుసూది: జాగ్రత్తగా ఉండటం నేర్వాలి మరి!
- బట్టలు మడత పెట్టడం: ఇదీ ఒక కళే!
- వంటల ఆటలు- గుడి ఆటలు: ఎన్ని పిండి వంటలైనా చేసి పంచచ్చు, ఇసుకతో ఏమీ ఖర్చవదు.
- మొక్కల్ని పెంచే ఆట: వృక్షశాస్త్రం ఇలాగే మొదలౌతుంది.
- జంతువుల సంరక్షణ: పిల్లులు, కుక్కలు, చేపలు - జాగ్రత్తగా పెంచుకోవాలి!
- నాటకాలు వేయటం: ఎవరం ఎవరిలాగా అయినా అయిపోవచ్చు!
- చిన్న చిన్న పనిముట్లతో పనులు: పార, నెయిల్ కటర్, స్టేప్లర్, పంచింగ్ మిషన్ లు ఏవైనా పనిముట్లే!
- ఆకులు, పూలు, రాళ్లు, పుల్లలు, గవ్వలు: సేకరించుకునేందుకు అన్నీ ఉంటై!
- ఇసుక కుప్పలు, గుజ్జన గూళ్లు: గుహల్నించి దేవాలయాల వరకూ అన్నీ చేయొచ్చు!

ఇవన్నీ కొన్నేనట. ఇంకా చాలాచెయ్యొచ్చుట!

మనం ఏమేం చేస్తున్నాం...?

...ఎవరికి వాళ్లం చూసుకోవాలి.

గిజుభాయి లాంటి ఉత్తమ గురువులకు కొత్తపల్లి బృందం వందనాలు.

1980లో కర్నూల్ పబ్లిక్ స్కూల్లో డ్రాయింగ్ టీచర్ గా పనిచేసిన నర్సన్ గౌడ్ మాస్టారుగారు 2'x3' సైజులో చిత్రించిన గిజుభాయి వర్ణపటపు ప్రతిరూపాన్ని ఈ సంచికలో మీరు చూస్తున్నారు. మాస్టారుగారికి అనేకానేక నమస్కారాలు.

శుభాకాంక్షలతో-

కొత్తపల్లి బృందం.





# శిరసెత్తు గగనంబుదాక

*సేకరణ, స్వరకల్పన: కె.గంగమ్మ, ఉపాధ్యాయురాలు, టింబక్టుబడి.*
*గానం: భవ్య, ఎ.ఎస్.గీతిక, టి.నాగమణి, కె.భార్గవి, పి.విశ్వనాథ్, లిఖిత, సి.కృష్ణవేణి, టి.ఓమలత, ఆరవ తరగతి, టింబక్టుబడి.*
*డప్పు: పి.పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి.*



శిరసెత్తుగగనంబుదాక
చిరయశము దశదిశలు ప్రాక
ఓ భారత పతాక
శాంతి సౌభాగ్యరేఖ

శిరసెత్తుగగనంబుదాక
చిరయశము దశదిశలు ప్రాక
ఎపుడు లాల్ ఖిల్లాపై ఎగిరేవు నీవు
అపుడే తెల్లదొరతనము దాటినది రేవు
ఎపుడు స్వేచ్ఛాశంఖం ఊదితివో నీవు
అపుడే బానిసతనము బడచినది చావు

అమరవీరులగన్న అన్నపూర్ణమ్మ
ప్రమదంబులొలుకగా ప్రార్థింతుమమ్మా
కామితార్థములిచ్చి కరుణించవమ్మా । భారతి।

గంగ సింధునది కావేరి పెన్న
తుంగభద్ర పుణ్యగోదారి కృష్ణ
పొంగిపొర్లెనమ్మ నీ పుడమిలోన
బంగారుపంటలు భాగ్యంబులొలుక । భారతి ।

వన్య భూములు ఎన్నో వసుధలో వెలసి
అన్యోన్యమైనట్టి అమరావతీ స్థూప-
పుణ్య క్షేత్రములెన్నొ పునితమైనవిగా,
ధన్యమాత మమ్ము దయగాంచవమ్మ । భారతి ।

అంబ ఓ జగదంబ అమ్మ మాయమ్మ
సంబరముగ నిన్ను స్మరియింతుమమ్మా
కంబుకంఠి మమ్ము కరుణించుమమ్మా
అమ్మ భారతిమమ్ము ఆదుకోవమ్మా ।భారతి ।





# గువ్వ కథ

*గొలుసు కథలంటే పిల్లలకు చాలా ఇష్టం. గువ్వతో మొదలై తేనెటీగతో ముగిసే ఈ గొలుసు, మీకోసం. అయితే ఈ కథలో మాదిరి, కుట్టగానే కష్టాలన్నీ తీరుతాయంటారా? ఏమో..?*

*సేకరణ: మధు, రెండవ తరగతి, విజ్ డమ్ స్కూల్, గుడిపాల, చిత్తూరు జిల్లా.*

ఒక ఊర్లో గువ్వంట. అది గింజలు తింటూ ఉంటే దాని కాలిలో ముల్లు గుచ్చుకుందంట. ఆ గువ్వ ఒక పిల్లోడి దగ్గరకుపోయి "మనవడా! మనవడా! నా కాలిలో ముల్లు తీస్తావారా?" అని అడిగిందంట.

" నేను తీయను. నన్ను అవ్వ కొడుతుంది- పో " అన్నాడట వాడు.

"అట్లనా!" అని, ఆ గువ్వ అవ్వ దగ్గరకి పోయి, "అవ్వా! అవ్వా! నా కాలి ముల్లు తీస్తావా అవ్వా?", అని అడిగిందట.

"నన్ను తాత కొడతాడు. నేను రాలేను- పో" అని అవ్వ చెప్పిందంట.

"సరేలె"మ్మని, ఆ గువ్వ తాత దగ్గరకు పోయిందంట. పోయి,

"తాతా! తాతా! నా కాల్లోంచి ముల్లు తీస్తావా తాతా?" అని అడిగిందట.

"నన్ను ఆవు కుమ్ముతుందిరా పిట్టా!" అని తాత అన్నాడట.




"సరే"నని ఆవుదగ్గరికెళ్లి, "ఆవూ! ఆవూ! నా కాలి ముల్లు తీస్తావా, అవూ?" అని అడిగిందట గువ్వ.





# భారతి మాయమ్మ

*రచన: శైలి; సౌజన్యం: "దేశభక్తి గీతాలు", మోహన్ పబ్లికేషన్స్, విజయవాడ.*

*స్వరకల్పన: జి.హనుమంతప్ప, ప్రధానోపాధ్యాయులు, టింబక్టుబడి.*

*గానం: కె.భార్గవి, ఎ.ఎస్.గీతిక, కె.వాణి, టి,నాగమణి, టి.ఓం లత, సి.కృష్ణవేణి, జి.సంధ్య (ఆరవ తరగతి) టింబక్టు బడి.*

*డప్పు: పి.పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*

భారతిమాయమ్మ బంగారు తల్లి
కరుణించరావమ్మ ఓ కల్పవల్లి

మరుమల్లె దండలు
మాలలె అల్లి
విరజాజి చేమంతి
విరులు వెదజల్లి । భారతి ।

ప్రేమలూరగ నిన్ను పూజింతుమమ్మా



ఔటు బలే పేలును!





అప్పుడు ఆవు, "నన్ను దూడ కొడుతుంది" అని చెప్పిందట.

"సరే అయితే. నేను దూడని అడుగుతాను ఉండు" అని దూడ దగ్గరికెళ్లి, "దూడా! దూడా! నా కాల్లో ముల్లు తీస్తావా దూడా?" అని అడిగిందంట గువ్వ.

దూడేమో, "ఊ...నేను తేనీగతో ఆడుకోవాలమ్మా! లేకపోతే అది నన్ను తిట్టదూ?" అని చెప్పిందట.

"ఐతే నేను తేనీగను అడుగుతాలే" అని తేనీగ దగ్గరికెళ్లి తన గోడు చెప్పుకున్నదట గువ్వ.

"అయ్యో పాపం! నీ కాళ్లో గుచ్చుకున్న ముల్లును తీసెయ్యించడానికే ఇంత కథ నడిచిందా? ఉండు, నేను చూసుకుంటానుగానీ" అని, అది వెళ్లి దూడను కుట్టిందట. దూడ పోయి ఆవును కుమ్మిందట. ఆవుపోయి తాతను గుద్దిందంట. తాత పోయి అవ్వను కొట్టాడంట. అవ్వ పోయి మనవడ్ని వేళ్లతో పొడిచిందంట. మనవడు పోయి గువ్వ కాల్లో ఇరుక్కున్న ముల్లును తీసేశాడట.

ముల్లు బాధ పోయిన గువ్వ తేనీగకు ధన్యవాదాలు తెలుపుకుని ఎగిరిపోయిందంట!!

# ముందుచూపు

*సేకరణ: యం. ఉష , ఏడవ తరగతి, విజ్ డమ్ స్కూల్, గుడిపాల, చిత్తూరు జిల్లా.*

ఒక అడవిలో చాలా పక్షులు కలిసి జీవిస్తూ ఉండేవి. ఆ అడవికి దగ్గర్లో ఉన్న పొలాలలో రైతులు రకరకాల పంటలు పండించేవారు. ఒకనాడు పక్షులు ఆకాశంలో ఎగురుతూ ఉండగా, క్రింద పొలంలో ఒక రైతు ఏవో గింజలు నాటుతూ కనబడ్డాడు. అన్ని పక్షులూ 'అది మామూలే' అనుకొని, తమ మానాన తాము ఎగురుకుంటూవెళ్లిపోయాయి. కాని చురుగ్గా ఆలోచించే ఓ చిన్న పిచ్చుక మాత్రం ఆ పొలంలోకి దిగి, ఆ రైతు ఏం విత్తనాలు నాటుతున్నాడో గమనించింది జాగ్రత్తగా. భవిష్యత్తులో ఏం జరగబోతోందో ఆ పిచ్చుకకు అర్థమైపోయింది వెంటనే.

"ఆ రైతు తన పొలంలో జనప విత్తనాలు నాటుతున్నాడు. ఆ మొక్కల నుంచి వచ్చే నారతో తాళ్లనూ, వలలను తయారు చేస్తారు. ఆ వలలతో మన లాంటి పక్షులని, చేపలను పట్టుకుంటారు. అందుకని మనం వెంటనే ఆ పంటను నాశనం చేద్దాం పదండి " అని





# అ-ఆ-ఇ-ఈ

*అ-ఆ-ఇ-ఈ ల ఈ పాటని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు , లింగారావు పాలెం, గుంటూరు జిల్లా నుండి పంపించారు. వారికి శుభాకాంక్షలు.*

*గానం: నాగలక్ష్మి, మోహనశ్రియ, తిరుపతమ్మ - మూడవ తరగతి, ప్రాథమిక పాఠశాల, లింగారావు పాలెం*

అమ్మ మొదటి దైవము
ఆవు పాలు మధురము
ఇటుకగోడ అందము
ఈల పాట విందుము
ఉడుత తోక అందము
ఊయలూగుచుందుము
ఎలుక వల్ల నష్టము
ఏనుగెక్కుటిష్టము
ఐస్ క్రీం చల్లన
ఒంటె నడక మెల్లన
ఓడ నీట తేలును

ఒకటేనంటూ రాయుదుమింక । అందరమూ ।

మతములు వేరు మనుగడ ఒకటే
జాతులు వేరు నీతులు ఒకటే
మతములు జాతులు వేరుగనున్నా
భారతీయమది అందరిదీ । అందరమూ ।

భాషలు వేరు! భావములొకటే
భాషలతల్లి! సంస్కృతమొకటే
భాష భావముల భేదములున్నా
భారత హృదయము అంతా ఒకటే । అందరమూ ।

విద్యలు ఒకటే! కళలు ఒకటే
వినోద విజ్ఞానమ్ములు ఒకటే
భిన్నత్వమ్మున ఏకత్వమ్మలె
వివిధ భారతి హృదయమ్మొక్కటే । అందరమూ ।





తెలివైన ఆ పిట్ట తన జట్టు పక్షులతో అంది.



కాని, దాని మాటలను ఏ పక్షీ వినిపించుకోలేదు. కొన్ని రోజులకు పొలంలో జనప మొలకలు వచ్చాయి.

"ఇప్పటికీ మించి పోయింది లేదు. ఇకనైనా మనం మేలుకోవాలి. వెంటనే ఆ పంటను నాశనం చేద్దాం పదండి" అన్నది పిచ్చుక.

"ఆ... ఇప్పుడే ఏం తొందరొచ్చింది?!" అంటూ మిగతా పక్షులు దాని మాటలు పెడచెవిన పెట్టాయి.

రోజు రోజుకూ మొక్కలు పెరగసాగాయి! కొంతకాలం గడిచాక, "ఇక లాభం లేదు" అని, తెలివైన ఆ పిచ్చుక అక్కడినుండి మరో ప్రాంతానికి వలస వెళ్లిపోయింది.

ఇంకొంతకాలానికి నిజంగా ఆ పిచ్చుక చెప్పినట్లే జరిగింది. కొందరు మనుషులు జనపనారతో వలలను చేసి, వాటితో పిట్టలను, చేపలను పట్టడం మొదలుపెట్టారు. పిచ్చుక హెచ్చరికను పెడచెవిన పెట్టిన పిట్టలన్నీ ఆ వలలో చిక్కుకొని పోయాయి, పాపం!!

# డాం డాం డాం

*చిన్నారి తేజ ముద్దుగా చిత్తూరుజిల్లా యాసతో చెప్పిన కథని మేం కొద్దిగా మార్చినా, అదే యాసలో ఇస్తున్నాం, మీరూ ఇష్టపడతారేమోనని.*

*సేకరణ: వి.ఆర్. తేజ, మూడవ తరగతి, విజ్ డమ్ స్కూల్, గుడిపాల, చిత్తూరు జిల్లా.*



ఒక ఊళ్ళో ఒక కోతంట. ఆ కోతి కొండమీదికి ఎక్కుతావుంటే తోకలోకి ఒక ముల్లు గుచ్చుకుందంట. అప్పుడా కోతి ఊళ్ళోకి వచ్చిందంట. అప్పుడొక వేటగాడు ఒక కత్తి ఎత్తుకుని పోతావుంటే, ఆ కోతి వేటగాడి దగ్గరకిపోయి "నాకు ముల్లు తీయవా?" అని అడిగిందంట.

అప్పుడు వాడు ముల్లు తీసెయ్యడానికని ప్రయత్నిస్తే, దాని తోక తెగిపోయిందంట. అప్పుడా కోతి, వేటగాడితో "నాకు నా తోకిస్తావా, లేక నీ కత్తిస్తావా?" అని అడిగిందంట. అప్పుడు ఆ వేటగాడు కత్తినిచ్చేశాడంట.



కొత్తపల్లి సెప్టెంబర్ 2009

# అందరమూ ఒకటే

*రచన: ఏడిద కామేశ్వరరావు*

*సౌజన్యం: "ఒపులకుప్ప"- కరుణా పబ్లికేషన్స్, కొడాలి (1989).*

*స్వరకల్పన: బి.మోహనయ్య, ఉపాధ్యాయులు, ప్రకృతిబడి.*

*గానం: కె.చంద్రకళ, ఎన్.అశ్వని, తొమ్మిదవ తరగతి; ఎ.గాయిత్రి, ఎనిమిదవ తరగతి; ఇ.అంజలి, ఆరవ తరగతి, ప్రకృతిబడి.*

*డప్పు: ఇ. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*



అందరమూ ఒకటే-
మనమందరమూ ఒకటే
మన మందిరమూ ఒకటే
మన మందిరమూ ఒకటే

అందరి చరిత్ర ఒకటే
అందరి ప్రవర్తనొకటే!
భావిచరిత్ర వర్తనమంతా

ఎలక వాహనమెక్కి వచ్చావని
చులకనగ నిన్ను చూడమయా । కాపాడు ।

ఓ బొజ్జ గణపయ్య దండాలయ్యా
మావద్ద నువు నిలిచి ఉండాలయ్యా
ఈ సజ్జ పూలన్ని నీకేనయా
మా ఒజ్జవై విద్యలొసగాలయ్యా । కాపాడు ।

సూరీడుకన్న మును లేచామయ్యా
నేరేడు మారేడు తెచ్చామయ్యా
కుడుములు ఉండ్రాళ్ళు పెట్టామయ్యా
ఇడుములు నీవే పోగొట్టాలయ్యా ।కాపాడు ।





కోతి, కత్తెత్తుకుని పోతావుంటే, ఒక అక్క చేత్తోనే కట్లించుతా కనబడిందంట. "ఎందుకక్కా కట్టెలను చేత్తో ఇంచుతావున్నావు?. కత్తుంది ఇద్దో తీసుకో. తీసుకొని దీంతో కట్లు నరుక్కో" అని కత్తిచ్చిందంట.

ఆ అక్క కత్తితో కట్లు నరుకుతావుంటే కత్తిశీల పూడ్చిందంట.

అప్పుడు కోతి ఆ అక్కతో "నా కత్తిస్తావా, లేక నీ కట్లిస్తావా?" అని అడిగిందంట.

అప్పుడా అక్క కోతికి కట్లిచ్చేసిందంట.

కోతి ఆ కట్టెలను తీసుకొని పోతావుంటే, ఒక అవ్వ పొయ్యిలో కాగితాలుపెట్టి దోసలు కాలుస్తా కనబడిందంట. చూసిన కోతి, "ఎందుకవ్వా కాగితాలు పెట్టి కాలుస్తున్నావు? ఇవిగో ఈ కట్లు తీసుకుని కాల్చుకో" అని కట్లిచ్చిందంట.

కట్టెలు తీసుకుని ముసలమ్మదోసెలన్నీ కాల్చేపాటికి కట్టెలన్నీ అయిపోయాయంట. అప్పుడు అవ్వకు కట్లిచ్చిన కోతి ఆమెతో, "నా కట్లిస్తావా? లేక నీ దోసెలిస్తావా?" అని అడిగిందంట.

అవ్వ కోతికి దోసెలు ఇచ్చిందంట.

దోసెలు తీసుకుని పోతున్న కోతికి మడకను దున్నే ఒక అన్న ఆకలిగొని నీరసంగా కనిపించాడంట. "ఇవిగో ఇవి తినన్నా" అని ఆ కోతి అతనికి దోసెలిచ్చిందంట. అతనేమో ఆకలితో ఉండి దోసెలన్నీ తినేశాడంట.

అప్పుడు కోతి "నా దోసెలిస్తావా, లేక నీ మడకిస్తావా?" అని ఆ అన్నను అడిగిందంట.

అన్న మడకిచ్చేసినాడంట. మడకను తీసుకుని ఒకచోట పెట్టిందంట కోతి. దావంట బొయ్యే చాకలాయన దొందురుకుని పడితే, మడక ఇరిగిపోయిందంట. "నా మడకనిస్తావా, లేక నీ తొట్టిబాననిస్తావా?" అని అడిగిందట. "సరే, నీతో నాకెందుకు?" అని చాకలాయన దానికి బాననిచ్చేశాడంట.

తొట్టిబాననుకూడా తీసుకుని పోతావుంటే దానికి ఒకచోట చేతుల్తో పూలతోటకు నీళ్లుపోస్తున్న మనుషులు కనిపించారంట. అప్పుడది "ఎందుకన్నా, చేతుల్తో నీళ్లు పోస్తున్నారు? ఇదిగో ఈ బానతో పోసుకోండ"ని వాళ్లకు ఆ బానను ఇచ్చిందంట.

బాన తీసుకుని పూల తోటకునీళ్ళు పోస్తుంటే ఆ బానకు చిల్లు పూడ్చిందంట. అప్పుడు కోతి నాబానిస్తావా లేక నీ పూలిస్తావా?"





# కాపాడు కాపాడు వినాయకా

*రచన: అలపర్తి వెంకటసుబ్బారావు*

*సౌజన్యం: "పాలవెన్నెల", తెలుగుబాలల అకాడమి,(1983)*

*స్వరకల్పన: పి.హనుమంటప్ప, ప్రధానోఫాధ్యాయులు, టింబక్టుబడి.*

*గానం: టి.ఆమని, యు.సుమిత్ర(నాలుగవ తరగతి), ఎ.ఎస్.నందన(మూడవ తరగతి), టింబక్టుబడి.*

*డప్పు: పి. పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి.*

కాపాడు కాపాడు వినాయకా
కష్టాలు నష్టాలు రానీయక
కల్లలు కపటాలు ఎరుగని
పిల్లవాళ్ళము మమ్ము దయగని
। కాపాడు ।



ఏనుగు తొండము వాడవని
ఎకసెక్కముగ మాటలాడమయా

మానవత్వం పెంచుకోండిక
వినోదమ్ముగా విలాసాలతో
విశ్వభారతిని పొగడండి । వచ్చిందోయ్ ।

కదలండోయ్ కదలండి
కార్మిక కర్షకులందరేకమై
వదులుకోండిక నీదినాదని
వాదులాటలికపైనుండి
అధర్మాలను అణచివేయగ
అన్నిజాతులొకటవ్వాలి । వచ్చిందోయ్ ।

లేవండోయ్ లేవండి
అధర్మాలను అణచివేయగ
నవభారతి యువనాయకులెందరో
నవ చైతన్యపు రథమునులాగుచు
భావిపౌరులై భారతదేశపు
ప్రఖ్యాతిని కొనియాడండి । వచ్చిందోయ్ ।





అని అడిగిందంట.

పూలను తీసుకుని పోతున్న కోతికి , తలలో పూలు లేకుండా పోతున్న ఒక పెళ్లి కూతురు కనిపించిందంట. అప్పుడు కోతి "ఓ పెళ్లికూతురా! ఎందుకట్లా పూలు పెట్టుకోకుండానే పోతున్నావు, ఇవిగో పూలు తీసుకో"మని ఆమెకు పూలిచ్చిందంట. పెళ్లికూతురు పూలు పెట్టుకున్నాక ఆ పూలన్నీ వాడిపోయాయంట.

అప్పుడా కోతి, అక్కడే ఉన్న డప్పునెత్తుకొని,

"కాలు పోయి కత్తొచ్చె డాం డాం డాం!

కత్తిపోయి కట్లొచ్చె డాం డాం డాం!

కట్లు పోయి దోసెలొచ్చె డాం డాం డాం!

దోసె పోయి మడకొచ్చె డాం డాం డాం!

మడకా పోయి తొట్టిబానొచ్చె డాం డాం డాం!

తొట్టిబాన పోయి పూలొచ్చె డాం డాం డాం!

పూలు పోయి పెళ్లికూతురొచ్చె డాం డాం డాం!!! అని పాడిందంట.

# పగటి కలలు

*ఈ కథ చంద్ర సొంత కథ అని తెలుస్తూనే ఉన్నది..పగటిపూట కనే కలల్ని పగటి కలలు అంటారా? మీరే చెప్పాలి.*

*రచన: యం.చంద్రశేఖర్, తొమ్మిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా.*



వాసు, వాసంతి అన్నా చెల్లెళ్ళు. వాళ్లిద్దరూ కలసి ఆడుకునేవాళ్లు, పాడుకునేవాళ్లు, చక్కగా బడికి పోయేవాళ్లు.

ఒకసారి వాళ్ల ఇంటికి బంధువుల అబ్బాయి చంద్ర వచ్చాడు. ఒట్టి చంద్ర కాదు వాడు- `కలల చంద్ర'. చంద్రకు కలలు కనడమంటే ఇష్టం. సమయం దొరికినప్పుడల్లా కళ్ళు మూసుకుని, కలల్లో తేలిపోతుండేవాడు.

చాలా కాలానికి తమ ఇంటికొచ్చిన చంద్రను వెంటపెట్టుకొని, వాసు, వాసంతిలు వాళ్ల తోటకు వెళ్ళారు.





రోజున |వచ్చిందోయ్ ।

ఎగిరిందోయ్ ఎగిరింది
ఎర్రకోటపై త్రివర్ణ జెండా
దగాకోరులను తరిమికొట్టుటకు
ధైర్యవంతులైన నాయకులెందరో
తెగించి ముందుకు నడిచారు
ఆ తెల్ల దొరలనెదిరించారు । వచ్చిందోయ్ ।

పోయిందోయ్ పోయింది
భారతీయులకు బానిసత్వమె
భాయిభాయిగా కలసిమెలసి
చేయి చేయి కలపండి
న్యాయంకోసం ముందుకు నడిచి
నవ చైతన్యం తేవండి । వచ్చిందోయ్ ।

మానండోయ్ మానండి
కులమత భేదం మానండి
మనుషులందరు ఒకటేనని

# వచ్చిందోయ్ వచ్చింది

*రచన: శైలి*

*సౌజన్యం: "దేశభక్తి గీతాలు", మోహన్ పబ్లికేషంస్, విజయవాడ.*

*స్వరకల్పన: జి.హనుమంతప్ప, ప్రధానోపాధ్యాయులు, టింబక్టుబడి.*

*గానం: కె.భార్గవి, ఎ.ఎస్.గీతిక, కె.వాణి, టి,నాగమణి, టి.ఓం లత, సి.కృష్ణవేణి, జి.సంధ్య(ఆరవ*

*తరగతి), టింబక్టుబడి.*

*డప్పు: పి.పోతులయ్య, ఎనిమిదవ తరగతి, ప్రకృతిబడి.*

వచ్చిందోయ్ వచ్చింది
స్వాతంత్ర్యం మనకొచ్చింది
స్వరాజ్యమే మనకొచ్చింది
ఎందరెందరో మహానుభావులు
ఎదురు నిలవగా
బందూకులకు
1947 పదిహేను ఆగస్టు







తోటలో మామిడి కొమ్మకు ఉయ్యాల కట్టి ఊగుదామనుకున్నారు ముగ్గురూ. చంద్రకు కూడా ఉయ్యాల ఊగటం అంటే చాలా చాలా ఇష్టం. తనే మొదట ఊగుతానన్నాడు వాడు.

`సరే' నువ్వే మొదట ఊగమని, వాడిని ఊపడం మొదలుపెట్టాడు వాసు.



ఉయ్యాలలో కూర్చోగానే చంద్రకు కలలు మొదలయ్యాయి:

ఊగే ఉయ్యాలలోంచి ఆకాశంలో దూసుకుపోతున్న ఓ రాకెట్ లోకి ఎగిరిపోయాడు చంద్ర. అక్కడినుండి ఏకంగా ఒక గ్రహం మీదికి దూకాడు. ఆ గ్రహం మన భూమిలాగా నిలకడగా లేదు! ఉయ్యాలలాగా ఊగిపోతున్నది. చివరికి అక్కడి చెట్లుకూడా అటూ ఇటూ సోలిపోతూనే ఉన్నాయి. ఇంకా అలా ఊగుతూనే, చంద్ర ఆ గ్రహంమీద నడవటం మొదలుపెట్టాడు. నడిచీ నడిచీ కాళ్ళు నొప్పులైతే పుట్టాయిగానీ, అక్కడ జనసంచారం అన్నది లేదు. అంతలో అతనికి ఒకచోట పే..ద్ద- మెరిసే వస్తువు ఒకటి కనిపించింది.

'ఏమిటా?' అనుకుని దాని దగ్గరికెళ్ళి చూశాడు- చూస్తే, ఆశ్చర్యం! అది ఒక భారీ వజ్రం. దాన్ని ఎత్తుకుపోదామని ప్రయత్నించాడు చంద్ర. అయితే ఆ వజ్రం సుమారు ఇరవై కిలోల బరువు ఉంటుందేమో, అసలు కదలలేదు. ఎలాగైనా సరే ఆ వజ్రాన్ని ఎత్తుకుపోవాల్సిందే అని, వాడు ముందుకు వంగి, రెండు చేతుల్తోటీ వజ్రాన్ని పట్టుకొని, అతి ప్రయత్నంమీద, బలంగా ఎత్తాడు!! - ఇంకేం చెప్పాలి? వజ్రంకోసం చేతులు వదిలిన చంద్ర, ఉయ్యాలలోంచి దబ్బున కిందపడ్డాడు .



పాపం, చంద్ర! కలలచంద్రకు పళ్ళు ఊడినంత పనైంది. దగ్గర్లోనే ఉన్న వాసు, వాసంతిలు పరుగు పరుగున వచ్చి చంద్రను పైకి లేపి, "ఏమైంది? ఎందుకు, కింద పడ్డావు?" అని అడిగారు. అప్పుడే కల నుండి తేరుకొన్న ఆ కలల రాకుమారుడు ముక్కుతూ, మూలుగుతూ తన సుందర స్వప్నాన్ని వివరించాడు.

ఆ తర్వాత వాసు, వాసంతిలు చాలాకాలం వరకూ కలల రాకుమారుణ్ని తలుచుకుని నవ్వుకున్నారు.

చంద్ర మాత్రం అప్పటినుంచి పగటి కలలు కనడం మానేశాడు.





గడ్డిపూలు పేనీ గడియారమల్లెనే!
గంట చూసి బడికి తాను పోతనంటడే!
ఈత కమ్మలల్లి మంచి బొమ్మ చేస్తడే!
రాత రాయమంటు సుద్ద చేతికిస్తడే!

పుటపుటాల మేరుకొచ్చి కర్ర బొగ్గునే
కలిపి కాటికోలె దంచి పలక కంటడే!
సక్కనైన రొట్టె పెంక పలక మీదనే
సుద్దముక్క తోటి రాత రాస్తనంటడే!

చొప్పదండు తెచ్చి చీరి పుల్లలిరిసెనే!
చొప్పబెండు కేసికుచ్చి బండి చేసెనే!
బంతి పూల చెండ్లు బండి పెయ్యేలంటడే!
బండి మీద రండి బడికి పోదమంటడే!

# అచ్చచ్చర పిల్లవాడు

*రచన: భూపాల్, సౌజన్యం: ఐదవ తరగతి తెలుగు వాచకం,ఆం.ప్ర. ప్రచురణ (2009)*

*స్వరకల్పన: జి.హనుమంతప్ప, ప్రధానోపాధ్యాయులు, టింబక్టుబడి; గానం: జి.సంధ్య, ఐదవ తరగతి; డప్పు: కె.వాణి, ఏడవ తరగతి, టింబక్టు బడి.*

అచ్చచ్చర పిల్లవాడు చిచ్చరపిడుగే!
అచ్చమైన ఊరిలోన బుజ్జి బాలుడే!

ఎండినట్టి తుమ్మకాయ నేరుకొచ్చెనే!
ఇరిచి గడ్డి తీగ తోని గజ్జెలల్లెనే!
గమ్మతైన తుమ్మ గజ్జె ఘల్లుమన్నదే!
ఆట జూస్తె జానపదుల అందమున్నదే!

తీగమల్లె పువ్వు లిరిసి పీక జేసెనే!
పిప్పీపి పిల్లలారా రండి అన్నడే!
తాటి కమ్మ చీరి గాలి గిర్ర చేసెనే!
తోటివాళ్ళ కిచ్చి తిరిగి రమ్మనంటడే!







# బావురు పిల్లి

*జానపద కథల్ని సామాజిక నేపథ్యంలో అర్థం చేసుకోవాలంటారు పెద్దలు. ఈ కథని ఎలా అర్థం చేసుకోవాలో మీరే చెప్పండి..*

*సేకరణ: జి. జయచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, టింబక్టుబడి, అనంతపురంజిల్లా.*

అనగనగా ఒక రాజు. ఆ రాజుకు ఏడుమంది భార్యలు. పిల్లలు కలగక పోవడం చేత ఆయన ఏడు పెళ్ళిళ్లు చేసుకున్నారు. చాలా కాలం తరువాత చివరి భార్య గర్భవతి అయ్యింది. "ఈ సంగతి రాజుకు తెలిస్తే ఇక ఆయన మనల్ని సరిగ్గా చూసుకోడు. ఎలాగైనా చివరామెను బయటకి వెళ్ళగొట్టాలి" అనుకున్నారు మిగిలిన భార్యలు.

ఒకనాడు రాజు వేటకని అడవికి వెళ్ళాడు. అదే సమయమని భావించి, పెళ్లాలందరూ కలసి ఇద్దరు నమ్మకస్తులైన భటులను పిలిచారు. వాళ్ళకు చాలా ధనమిచ్చి, "చిన్న భార్యను ఉత్తరాన ఉన్న అడవిలో వదిలేసి, ఆమె కన్నులు పీక్కురమ్మ"ని చెప్పి పంపారు. ధనాశచేత ఆ భటులు, చిన్న రాణిని తీసుకుపోయి, ఆమె కన్నులు

పీక్కొని, చాలా దూరంగా ఉండే ఒక అడవిలో వదిలేశారు.

వేట ముగించుకొని తిరిగొచ్చిన రాజుకు చిన్న భార్య అదృశ్యంపై ఏవో నాలుగు మాయ మాటలు చెప్పి నమ్మించారు.

ఇక అడవిలో పడ్డ ఆరాణి పాపం, కళ్లు పోయిన బాధను భరించలేక చాలా ఏడ్చింది. ఏడ్చీ ఏడ్చీ అలిసిపోయి, ఒక చేనులో కందిచెట్టు కింద కూర్చొని మూర్ఛపోయింది. అప్పుడే ఆమెకు నొప్పులు వచ్చి, చక్కని కొడుకు ఒకడు పుట్టాడు. కానీ పురిట్లోనే ఆ రాణి చనిపోయింది!

అయితే అదే సమయంలో అటుగా పోతున్న ఒక బావురుపిల్లి పిల్లవాడి ఏడ్పులు విన్నది. అది వెంటనే అక్కడికి వెళ్ళి, ఆ పిల్లవాడిని తన ఇంటికి తీసుకొనిపోయి, బాగా పెంచుకున్నది. ప్రతిరోజూ అది ఊరి లోనికి వెళ్లి, ఆహారం సంపాదించి, దాన్ని తీసుకుపోయి ఆ పిల్లవాడికి పెట్టేది. క్రమంగా ఆ పిల్లవాడు పెరిగి పెద్దయ్యాడు.

ఒకనాడు ఆ పిల్లవాడు బావురుపిల్లితో " ఈరోజు ఊళ్లోకి నేను పోయి ఆహారం సంపాదించుకొని వస్తాను, నువ్వు ఇక్కడే ఉండి విశ్రాంతి తీసుకో"అని చెప్పాడు. కానీ అందుకు ఆ పిల్లి ఒప్పుకోలేదు. పిల్లి ఎంతచెప్పినా వినకుండా అబ్బాయి, "ఊళ్లోకి నేనే వెళతా" అని





"అంకెలా హుజూర్?!" అన్నాడు గోపాల్- "అవి లేవు, ఒప్పందంలో! అయితే నేను మాత్రం మీరు ఆదేశించినట్లే లెక్కించాను పూర్తిగా. చూడండి- ఈ మొదటి ఏడు ఎద్దులబండ్లలో తెచ్చిన దారం ఎంత పొడవు ఉన్నదో, భూమి అంత వెడల్పు ఉన్నది. ఇక, తర్వాతి ఎనిమిది బండ్లలో ఉన్న దారం ఎంత పొడవు ఉన్నదో, కచ్చితంగా అంత పొడవు ఉన్నది, భూమి! ఇకపోతే, నేను నక్షత్రాల్నికూడా కచ్చితంగా లెక్కించాను హుజూర్! ఈ ఐదు గొర్రెల మీద బొచ్చులో ఎన్ని వెంట్రుకలున్నాయో, ఆకాశంలో కచ్చితంగా అన్నే నక్షత్రాలున్నై! నిజానికి, ఇలా కచ్చితమైన సంఖ్యలో వెంట్రుకలుండే గొర్రెలు దొరికించుకునేందుకే, నాకు చాలా సమయం పట్టింది!" అన్నాడు.

నవాబుగారికి ఇక ఏమి అనేందుకూ వీలు లేకపోయింది. "అసాధ్యం! నేను ఆ దారాన్నీ కొలవలేను, ఈ బొచ్చులోని వెంట్రుకలనూ లెక్కించలేను! అయినా ఒప్పందం ప్రకారం మీరు చేయాల్సిన పని మీరు చేశారు!! కనుక అందుకోండి, మేమిచ్చే బహుమానం; పది లక్షల బంగారు మొహరీలు!" అని నవాబుగారు గోపాల్ ని మర్యాదగా సాగనంపారు.

గోపాల్ వాటితో మరికొంత కాలం కులాసాగా గడిపాడు!!

చేరుకున్నాడు. అతనితోబాటు పదిహేను ఎద్దులబండ్లు! ఒక్కో బండి నిండా, బండి అంచులు దాటేట్లు గట్టిగా నొక్కి నొక్కి పెట్టిన- అతి సన్నని దారం, వంకరలు తిరిగి, చిక్కుపడిపోయి, అతుక్కుపోయి- ఉన్నది. ఇవికాక, ఒత్తైన బొచ్చుతో, ముద్దుగా ఉన్న ఐదు గొర్రెలు కూడా.



ఈ వింత పటాలాన్ని తీసుకొని గోపాల్ రాజప్రాసాదంలోకి ప్రవేశించి, నవాబుగారి దర్బారుకు చేరుకున్నాడు. నవాబుకు వంగి ఓ పెద్ద సలాం చేసి "హుజూర్! మీరు కోరిన విధంగానే మొత్తం పనినీ పూర్తి చేశాను. భూమిని ఆ చివరి నుండి ఈ చివరి వరకూ, ఆ పక్కనుండి ఈ పక్క వరకూ కొలిచి తెచ్చాను. ఆకాశంలోని నక్షత్రాల్ని కూడా ఖచ్చితంగా లెక్కించి తెచ్చాను" అన్నాడు.

"భళా! చెప్పు! అంకెల్ని ఇప్పుడు బయట పెట్టు! కచ్చితమైన కొలతలు వినిపించు!" అన్నారు నవాబుగారు, ఉత్సాహంగా.





మొండిపట్టు పట్టాడు. చేసేదిలేక `సరే' అని ఒప్పుకుంది పిల్లి. వెళ్లేముందు "నాయనా! ఎటువైపుకైనా పో, కానీ, దక్షిణం వైపుకు మాత్రం పోవద్దు. మిగిలిన మూడు దిక్కులలో ఎటువైపుకైనా సరే పో. పోయి వాళ్ల ఇండ్లవద్ద నిలబడి,



"రాజుకు ఏడుగురు భార్యలంట
కడతట్టాయమ్మ మాఅమ్మ
కందిచెట్టు కింద నీళ్లాడ
బావురుపిల్లి నన్ను సాకె
బావురు బిక్షం పెట్టండి."

అని పాట పాడు" అని, పాటని నేర్పించి పంపింది ఆ పిల్లి.

సరే'నని వెళ్లిన ఆ అబ్బాయిపిల్లి నన్ను దక్షిణం వైపుకు పోవద్దని ఎందుకు చెప్పింది? ఆ వైపున ఏముందో తెలుసుకోవాల'ని అటువైపుకే పోయాడు. అలా ఆ వైపుకు వెళుతూ వెళుతూ ఒక పెద్ద నగరం చేరుకుని అక్కడున్న ఒక అందమైన భవనం ముందు నిలబడి

"రాజుకు ఏడుగురు భార్యలంట
కడతట్టాయమ్మ మా అమ్మ
కందిచెట్టు కింద నీళ్లాడ
బావురుపిల్లి నన్ను సాకె
బావురు బిక్షం పెట్టండ"ని పాట పాడాడు.

ఆ భవనం రాజుగారిది. ఆ అబ్బాయి అలా పాట పాడిన సమయంలో రాజుగారు అక్కడే ఉన్నాడు. పాట విన్నాడు. విన్నాక బయటికి వచ్చిన రాజు, భవనం ముందు నిల్చుని పాట పాడిన పిల్లవాడిని గమనించాడు. ఆ అబ్బాయికి రాజు పోలికలే ఉన్నాయి! రాజు ఆ అబ్బాయినీ, ఆ అబ్బాయి పాటనూ అర్థం చేసుకున్నాడు. వాడు తన కుమారుడేనన్న విషయాన్ని పోలికల ఆధారంగా ఊహించుకోగలిగాడు. వెంటనే ఆయనకు మిగిలిన భార్యలమీద అనుమానం కలిగింది. వాళ్లని పిలిపించి, గట్టిగా అడిగేసరికి వాళ్లంతా నిజం ఒప్పుకున్నారు. ఆయన వాళ్లందరినీ కఠినంగా శిక్షించి, ఆ పిల్లవాడినే తన కుమారుడిగా అందరికీ పరిచయం చేశాడు. ఇంకొంతకాలానికి ఆ పిల్లవాడే రాజై, రాజ్యాన్ని బాగా పాలించాడు.





నాలుగు రాగి నాణేలను చూపిస్తూ- "మహారాజా, నిజంగా నేను అనుకున్న దానికంటే చాలా కష్టమైంది ఈ పని! అయితే నేను ఆ పనిని మొదలుపెట్టడం మటుకు చాలాబాగా చేశాను- ఫలితాలన్నీ చాలా ఆశాజనకాలుగా కనబడుతున్నై. కానీ నాకు ఇంకొక సంవత్సరం గడువు అవసరం. మరి అలాగే, ఇంకో పది లక్షల బంగారు మొహరీలు కావాలి...-ఖర్చులు!" అన్నాడు కొంచెం ఆందోళన పడుతున్నట్లు ముఖం పెట్టి.



అయిష్టంగానే మహారాజుగారు నవాబుగారికి మనవి చేసుకున్నారు. నవాబుగారు కూడా అయిష్టంగానే అదనపు సమయాన్నీ, అదనపు పదిలక్షల్నీ మంజూరు చేశారు. దాంతో గోపాల్ ఈ సంవత్సరాన్ని మొదటిసారి కంటే మరింత జల్సాగా గడిపాడు- అనుభవం ఎక్కువైంది గదా మరి!

ఇక కచ్చితంగా రెండు సంవత్సరాలు అవుతుందనగా, గోపాల్ భాండ్ పెద్ద పటాలాన్ని ఒకదాన్ని వెంటబెట్టుకొని, నవాబుగారి దర్బారును

నాకు నేనుగా ఫలితాన్ని తీసుకెళ్లి, నవాబుగారిని కలిసి వస్తాను. ఒక్క సాయం మాత్రం చేయండి: పని పూర్తి చేసేందుకు నవాబుగారిని ఒక సంవత్సరం గడువూ, ఖర్చుల కోసం ఒక పది లక్షల బంగారు నాణెలు కోరండి. ఒక్క సంవత్సరంలో నేనాయనకు ఫలితాలనందిస్తాను" అన్నాడు.



మహారాజుగారు చాలా సంతోషపడ్డారు. ఆయన ఆందోళన మాయమైపోయింది - ఎందుకంటే, పని ఒకవేళ పూర్తవ్వకపోతే తెగేది- తన తల కాదు! గోపాల్ భాండ్ తల!! అందుకని ఆయన గోపాల్ కోరిన విధంగా చేసి, సంతోషంగా చేతులు దులుపుకున్నారు.

ఇక గోపాల్ భాండ్ ఆ పది లక్షల బంగారు నాణాలతో ఇష్టం వచ్చినట్లు జల్సా చేసుకున్నాడు. రాజ్యంలోని రకరకాల ఆహార పదార్థాలు రుచి చూశాడు, పెద్ద పెద్ద బంగళాలు, ఏనుగులు, వజ్రవైఢూర్యాలు, బంగారం, దాస దాసీజనాలను సమకూర్చుకున్నాడు. అలా అతను సంవత్సరాన్నంతా అద్భుతంగా గడిపి, సంవత్సరం చివర్లో మహారాజుగారి దగ్గరికి తిరిగి వెళ్లి, తీసుకున్న పది లక్షల బంగారు నాణేలకుగానూ తన వద్ద మిగిలిన





# నోటిలో కొంగ

*పుకార్లకు రెక్కలుంటాయట! అంటే ఏంటో ఈ బెంగాలీ జానపద కథని చదివితే తెలుస్తుంది. మూలం: ఎ.కె. రామానుజన్, ఫోక్ టేల్స్ ఫ్రం ఇండియా. తెలుగు సేత: నారాయణ.*

బ్రాహ్మణుడొకడు ఒకనాడు ఒక పొలంగుండా నడుస్తూ ఇంటికి పోతున్నాడు. దారిలో అకస్మాత్తుగా అతనికి ఒక దగ్గు పొర వచ్చింది. దగ్గీ, దగ్గీ చివరికతను గట్టిగా నేలమీద ఉమ్మాడు. అయితే చూడగా, అతను ఉమ్మిన కళ్లెలో తెల్లటి ఈక ముక్క ఒకటి కనబడింది! అతనికి చాలా ఆశ్చర్యం వేసింది. దాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలీలేదు అతనికి. ఇంకొంత సేపట్లో అతనికి ఇక కంగారు మొదలైంది. తను కొంగ ఈకను ఉమ్మాడన్న సంగతి అతని ఆలోచనను వదలకుండా వెంటబడింది. త్వరలో అది ఇక భరింపరానంత స్థాయికి చేరుకున్నది!



ఇంటికి చేరుకోగానే అతను భార్యను పిలిచి, "నన్ను ఒక సంగతి చాలా బాధిస్తున్నది. దాన్ని నేను ఎవరికో ఒకరికి చెప్పుకోవలసిందే- లేకపోతే నా తల పగిలిపోతుంది. నీకు నేను ఆ సంగతి చెప్తాను- అయితే దాన్ని ఇక వేరే ఎవ్వరికీ చెప్పనని ముందుగా మాట ఇస్తావా?" అని అడిగాడు.

"ఓ! నిర్భయంగా చెప్పు. నేను ఒక్క చీమకు కూడా తెలీనివ్వనని ప్రమాణం చేసి మరీ చెప్తున్నాను" అన్నది భార్య. అప్పుడతను నిశ్చింతగా, తన ఉమ్మిలో కనబడ్డ తెల్లటి ఈక గురించి చెప్పాడు





దాంతో మహారాజావారి మనస్సు విరిగిపోయింది. ఆయన ఏకాంత మందిరంలో కూర్చుని 'నవాబు కోరికల్ని తీర్చే విధానం ఏంటా', అని ఆలోచనలో మునిగిపోయారు.

అనతికాలంలో గోపాల్ భాండ్ కు సంగతి తెల్సింది. ఆయన రాజభవనానికి వచ్చి, చింతాక్రాంతుడై ఉన్న రాజావారిని కలిసి, "మహారాజా! నేనేం చూస్తున్నాను? మీకేమైనా కష్టం వచ్చిందంటే ఈ గోపాల్ కు చెబితే చాలు, అన్నీ చక్కబడతాయి" అన్నాడు.

రాజావారు అంత సులభంగా తేరుకోలేదు. ఆయనన్నారు 'లేదు, గోపాల్! ఈ సమస్య నీకు కూడా కొరుకుడు పడనిది. భూమండలాన్నంతా- ఆ పక్కనుండి ఈ పక్కకు; ఆవైపు నుండి ఈ వైపుకు- మొత్తం కొలిచి పెట్టాలని నవాబుగారు హుకుం జారీ చేశారు. అది చాలదన్నట్లు. నేను ఆకాశంలోని నక్షత్రాలన్నింటిని కూడా లెక్కించాలట!" అని.

గోపాల్ ఏ మాత్రం తొణకలేదు- "అయ్యో, మహారాజా! వీటంత సులభమైన ప్రశ్నలు ఇంక వేరే ఏవీ ఉండవు. నన్ను మీ అధికారిక 'భూమండల కొలతల అధికారి'గాను, 'నక్షత్ర గణకుడి'గాను నియమించండి. ఆ పైన నిశ్చింతగా ఉండండి. నా పని పూర్తయ్యాక,





కొత్తపల్లి సెప్టెంబర్ 2009

భార్యకు. అయితే, భార్య మాటైతే ఇచ్చింది కానీ, ఇంత పెద్ద విషయాన్ని ఎవ్వరికీ చెప్పకుండా దాయటం ఆమె వల్ల కాలేదు. ఆమె ఆలోచనల నిండా తెల్లటి ఈకలే మరి!

అందుకని, పొరుగింటి సుబ్బమ్మ కనబడగానే బ్రాహ్మణుడి భార్య ఆమెకు దగ్గరగా వెళ్లి- "నా మనసంతా ఒక రహస్యంతో నిండి పోయి ఉంది. నేను ఆగలేక పోతున్నాను. నీకు ఆ రహస్యం చెప్పేస్తాను- అయితే ముందు నాకు ఓ మాట ఇస్తావా? దాన్ని నువ్వు వేరే ఎవ్వరికీ చెప్పకూడదు- ఎవ్వరికీ తెలీనివ్వనని నేను మా వారికి మాట ఇచ్చాను, మరి!" అన్నది.

పొరుగింటి సుబ్బమ్మ ఒప్పుకున్నది. "నేను రహస్యాల్ని ఎంత చక్కగా కాపాడతానో నీకు తెలీదా? నేను చీమక్కూడా తెలీనివ్వను- చెప్పు!" అన్నదామె ఉత్సాహంగా.

"ఎవ్వరికీ చెప్పవు కదా?"

"నీకంత అపనమ్మకమైతే చెప్పకు. నేనెన్నడైనా నీ రహస్యాన్ని ఇతరులకు చెప్పానా?"

"సరే, సరే. చెప్పేస్తాను నీకు. నువ్వు మంచి స్నేహితురాలివని నాకు

తెలుసు. నువ్వెవ్వరికీ చెప్పవు. మా ఆయన ఇంటికి వస్తూ పొలాన్ని దాటుతుండగా ఏమైందో తెలుసా? ఆయన ఏమి ఉమ్మేశాడో తెలుసా? ఆయన.. ఆయన ఉమ్మి నిండా కొంగ ఈకలు! ఎన్ని ఈకలో! ఆయనకు ఏమౌతోందో నాకు అర్థం కావట్లేదు. నాకు మాత్రం చాలా భయం వేస్తున్నది!"

"అయ్యో నువ్వేమీ ఆందోళన పడకు. ఒక్కోసారి అలాంటివి జరుగుతూనే ఉంటాయి. మళ్లీ అన్నీ సర్దుకుంటాయి. కానీ, దాన్ని గురించి ఎవ్వరికీ తెలీకపోవడమే మంచిది. ఊరికే అందరూ పుకార్లు రేపుతారు, లేకుంటే".

కానీ ఆ రహస్యాన్ని ఐదు నిమిషాలపాటు దాచుకోవటం కూడా ఆమె వల్ల కాలేదు. అది ఆమెలోంచి తన్నుకొని బయటికి వచ్చేస్తున్నట్లు అనిపించిందామెకు. హడావిడిగా ఆమె ఇంకా ఇంటికి పరిగెత్తుతూ ఉండగానే 'తనకిప్పుడు ఎవరు కనబడతారో, వాళ్లకి ఈ రహస్యం చెప్తే ఎలా స్పందిస్తారో' అన్న ఊహ ఆమెను తబ్బిబ్బు పరిచింది. ఆమెకో మిత్రురాలు కనబడగానే ఆమె ఇక ఆపుకోలేక బయటికి కక్కేసింది.

"ఎవ్వరికీ చెప్పనని మాట ఇవ్వు ! నేను ఆమె రహస్యాన్ని





# నక్షత్రాల లెక్క

*బెంగాలీ జానపద కథ*

*మూలం: ఎ.కె.రామానుజన్, ఫోక్ టేల్స్ ఫ్రం ఇండియా తెలుగుసేత: నారాయణ*

మహారాజా క్రిష్ణ చంద్ర గారి దర్బారుకు గౌరవనీయ నవాబుగారి సమ్ముఖం నుండి ఒక ఫర్మానా వచ్చింది. ఈ భూమి మొత్తాన్నీ - ఆ వైపు నుండి ఈ వైపు వరకూ; ఆ చివరి నుండి ఈ చివరి వరకూ- కొలిచి పెట్టమన్నారు నవాబుగారు. దానితోబాటు మహారాజావారుగనక ఆకాశంలో ఉన్న నక్షత్రాలన్నింటినీ లెక్కించే పనిని సొంత పనిలాగా చేపట్టితే సంతోషిస్తామని కూడా తమ ఫర్మానాలో రాసి పంపారు.

క్రిష్ణచంద్ర మహారాజుగారు నిర్ఘాంతపోయారు."నేను మీ ఆజ్ఞను మీరదల్చుకోలేదు- కానీ, మీరు.. అసాధ్యమైనవి అడుగుతున్నట్లుంది?!" అని కబురు పంపారు నవాబుకు.

"అయినా చేయాల్సిందే" నన్నారు నవాబుగారు కఠినంగా.

సంగీతమూ, దాని కారణంగా తను పడ్డ బాధా ఒకేసారి గుర్తుకొచ్చాయి. ఆ బాధను తలుచుకొని వాడు భయంతో వణికిపోయాడు- "వద్దు! వద్దు! అతన్ని మాత్రం పిలువకు! నేను వెళ్లిపోతున్నాను" అని అరుస్తూ వాడు యువరాణిని వదిలిపెట్టి ఒక్కసారిగా మాయమయిపోయాడు.

అటుపైన ట్రావన్ కూర్ యువరాణి ఆరోగ్యం త్వరితంగా కుదురుకున్నది. రాజుగారికి బ్రాహ్మణుడు చేసిన సహాయం ఎక్కడలేని ఆనందాన్ని ఇచ్చింది. ఆయన బ్రాహ్మణుడికి ఎన్ని బంగారు నాణేలు ఇచ్చాడంటే, ఆ మొత్తాన్నీ బండ్లల్లో నింపుకొని, మైసూరు చేరుకొన్న బ్రాహ్మణుడు, తన భార్యాపిల్లలతో కలిసి ఇంకా ఆ డబ్బును లెక్కపెడుతూనే ఉన్నాడు!



కొత్తపల్లి సెప్టెంబర్ 2009

కాపాడతానని బ్రహ్మణుడి భార్యతో ప్రమాణం చేశాను. ఇవ్వాళ ఏం జరిగిందో తెలుసా? పూజారిగారు పొలంలోంచి పోతూ పూర్తి కొంగనొకదాన్ని కక్కుకున్నారట! బ్రాహ్మణులు శాకాహారులేనని నేను అనుకునేదాన్ని. కానీ మనకేం తెలుసు, నిజానికి?" అన్నదామె.

"పూర్తి కొంగనా? అంత పెద్ద పక్షి! ఎలా కక్కుకున్నాడబ్బా!? వింత మనిషే! కానీ- నేను ఎవ్వరికీ తెలీనివ్వనులే., నన్ను నమ్ము."



ఎంతో సేపు కాలేదు, వేరే ఒకాయనకు ఎవరో చెప్పగా తెలిసింది- పండితుడి నోట్లోంచి రెక్కలల్లార్చుకుంటూ అనేక కొంగలు

వెలువడ్డాయని!

ఇక ఆరోజు సాయంత్రానికల్లా పట్టణమంతా తెల్సిపోయింది అందరికీ- పండితుడి నోట్లోంచి కొంగల గుంపులూ, బాతుల మందలూ, ఇంకా రకరకాల పెద్దపెద్ద పక్షులన్నీ ఎగురుకుంటూ బయటికి వస్తున్నాయని! చుట్టుప్రక్కల గ్రామాల్లో కూడా ఆ సంగతి ప్రచారమైంది- దాంతో గ్రామాలకు గ్రామాలే ఎద్దుల బండ్లు వేసుకొని ఈ భయంకర ఘటనను చూసేందుకు పండితుడుండే ఊరికి తరలి వచ్చాయి. ఇదేదో నిజంగా అద్భుతం గదా, మరి? - రకరకాల పక్షులు, అన్ని రంగులవీ, అన్ని సైజులవీ,- కొన్ని సుదూర పక్షులు కూడా- పండితుడి నోట్లోంచి ఊడిపడి, ఆకాశాన్ని కప్పేస్తున్నాయట!

బ్రాహ్మణుడికి పిచ్చెక్కినట్లయింది. అతను అందరి నుండీ పారిపోయి కొండమీద, ఓ చెట్టు తొర్రలో దాక్కున్నాడు. ఈ పుకారు పూర్తిగా సద్దుమణిగి, ఇంకోటి తలెత్తేంత వరకూ బయట తిరిగే సాహసం చెయ్యలేదు!





ఇక అతను ప్రాణాలు అరచేతబట్టుకొని, యువరాణీవారిని చూడటం కోసం బయలుదేరాడు. తనను ఈ గండం నుండి తప్పించమని భగవంతుడిని వెయ్యి రకాలుగా ప్రార్థిస్తూ, అతను రాజుగారి ప్రాసాదానికి చేరుకుని, అక్కడినుండి అంత:పురంలో యువరాణీవారి మందిరంలో ప్రవేశపెట్టబడ్డాడు. అతణ్ని చూసిన మరుక్షణం బ్రహ్మరాక్షసుడు గర్జించాడు - "నిన్ను చంపేస్తాను! ముక్కలు ముక్కలుగా చేసి తినేస్తాను. నీకు ఇక్కడికి రావాల్సిన పనేముంది? నిన్ను వదిలేది లేదు" అని అరుస్తూ వాడు ఒక పెద్ద ఇనుప రోకలిని చేతబట్టుకొని బ్రాహ్మణుని మీదకు ఉరికాడు. బ్రాహ్మణుడి పైప్రాణాలు పైనే పోతున్నాయి. అయినా ప్రాణాలకు తెగించి వచ్చి ఉన్నాడు గనుక ఆ తెగింపు నుండి వచ్చిన ధైర్యంతో నిటారుగా నిలబడి, లేని గాంభీర్యాన్ని గొంతులోకి తెచ్చుకొని గట్టిగా అన్నాడు- "చూడు, నువ్వు నేను చెప్పిన మాట విని మర్యాదగా ఈ యువరాణిని విడిచిపెట్టి వెళ్తావా?, లేకపోతే ఆ గుడిలోని సంగీతకారుడిని ఓసారి పిలిపించమంటావా? అతనైతే ఈ అంత:పురంలో కూర్చొని రాత్రింబవళ్లూ చక్కగా తనశైలిలో సంగీత సాధన చేస్తాడు మరి, నీకు అభ్యంతరం లేకపోతే!" అని.

'సంగీతకారుడు' అనే మాట వినగానే ఆ బ్రహ్మరాక్షసుడికి ఆ

బిడ్డనుకూడా ఆ భూతం బారినుండి తప్పిస్తే బ్రాహ్మణుడిని తగిన విధంగా సన్మానిస్తామని.

మైసూరురాజుగారు బ్రాహ్మణుడిని పిలిపించి, ట్రావన్ కూర్ రాజుగారి ఆస్థానానికి వెళ్లి, ఆ యువరాణికి సాయం చేసి రమ్మని అభ్యర్థించాడు. ఆ బ్రహ్మరాక్షసుడిని మరోసారి ఎదుర్కోవటం అనగానే బ్రాహ్మణుడికి ఒళ్లు చల్లబడింది. వణుకు మొదలైంది. అయినప్పటికీ, రాజుగారి ఆజ్ఞాయె! అతిక్రమించే వీలు లేదాయె! చాలాసేపు ఆలోచించీ, ఆలోచించీ అతను ఒక నిర్ణయానికి వచ్చాడు: తనకేమన్నా అయితే తన భార్యా బిడ్డల పోషణ సరిగా జరిగేటట్లు ఏర్పాట్లు చేసి, తను ట్రావన్ కూర్ కు బయలుదేరివెళ్లాడు.

అయితే ఒకసారి అక్కడకు చేరుకున్నాక కూడా, బ్రహ్మరాక్షసుడిని ఎదుర్కొనేందుకు అతనికి ధైర్యం చాలలేదు. తనకు ఆరోగ్యం బాగా లేనట్లు నటిస్తూ అతను మూర్ఛపోయాడు. అలా దాదాపు రెండు నెలలపాటు తన గదిలోంచి కాలు బయట పెట్టలేదు. అయినా రెండు నెలల తర్వాత ఇక దాటవేసేందుకు వీలులేకపోయింది. యువరాణిని పీడిస్తున్న రాక్షసుడిని తరిమివేయాల్సిందేనని ఉత్తర్వులు వెలువడ్డాయి!





# బ్రహ్మరాక్షసుడి సంగీతం

*మూలం: ఎ.కె.రామానుజన్, ఫోక్ టేల్స్ ఫ్రం ఇండియా తెలుగు అనువాదం: నారాయణ*

పేదబ్రాహ్మణుడొకడు తన పేదరికానికి తట్టుకోలేక కాశీయాత్రకని బయలుదేరాడు. ఎండలో చాలాదూరం నడిచీ నడిచీ అలసిపోయిన అతనికి, చక్కని తోట ఒకటి కనిపించింది. ఆ తోటలోని మహావృక్షాల నీడన విశ్రాంతిగా కూర్చొని, వెంట తెచ్చుకున్న అటుకులు భోంచేద్దామనుకున్నాడు అతను. ముందుగా కాలకృత్యాలు తీర్చుకొనేందుకని అతను ఓ పొద మాటున కూర్చోగానే గంభీరమైన స్వరం ఒకటి 'వద్దు' అన్నది.

అతను గబుక్కున లేచి అది 'ఎవరి గొంతు' అని అన్ని వైపులా చూశాడు; కానీ ఎవ్వరూ కనిపించలేదు. ఆ తర్వాత అతను నోరు కడుక్కునేందుకుగానూ అక్కడే ఉన్న కుంట దగ్గరకు పోగానే మళ్లీ అదే స్వరం వినబడింది: 'వద్దు' అని! అయితే ఈసారి అతను ధైర్యంగా తన పని కానిచ్చాడు, ఆ హెచ్చరికను పట్టించుకోకుండా.

అయితే అతను తన వెంట తెచ్చుకున్న అటుకుల మూటను విప్పినప్పుడు, మళ్లీ ఆ గొంతు "వద్దు" అన్నది. అతను దాన్నీ పట్టించుకోకుండా, తను తినగలిగినన్నింటినీ తిని, మిగిలిన వాటిని తిరిగి మూటగట్టుకొని, ముందుకు బయలుదేరాడు. అంతలో అదే స్వరం "వద్దు,వెళ్లకు" అన్నది.

బ్రాహ్మణుడు ఆగి, నలుదిక్కులా చూశాడు. ఎవ్వరూ కనబడలేదు. అందుకని అతను "ఎవరునువ్వు? ఎందుకిలా శబ్దం చేస్తున్నావు?" అని అరిచాడు.

"పైకి చూడు, నేనిక్కడున్నాను" అన్నది గొంతు. అతను పైకి చూసేసరికి, ఆ చెట్టు కొమ్మల్లో ఇరుక్కుని ఒక రాక్షసుడు కనబడ్డాడు.




ఆ రాక్షసుడు తన దీనగాధను బ్రాహ్మణునితో ఇలా మొరపెట్టుకున్నాడు. "గత జన్మలో నేనూ నీలాగానే ఒక బ్రాహ్మణ వంశంలో పుట్టి, గాన కళలో ఆరితేరాను. నా



కొత్తపల్లి సెప్టెంబర్ 2009

చెప్పిన సంగతిని గుర్తుంచుకో- నేను ఇప్పుడు వెళ్లే చోటుకుగనక -తప్పిజారైనా సరే- వచ్చావంటే మాత్రం, నేను నిన్ను తినకుండా వదిలిపెట్టను." అన్నాడు.

ఆపైన, పెద్దగా శబ్దం చేస్తూ బ్రహ్మరాక్షసుడు యువరాణి శరీరాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. యువరాణిగారు మామూలుగా అయిపోవటం చూసిన పురజనులంతా ఎంతో సంతోషించారు. రాజుగారు బ్రాహ్మణుడికి అనేక బహుమానాలు - బంగారం, భూములు అనేకమిచ్చి గౌరవించారు. బ్రాహ్మణుడు కూడా అక్కడే ఒక చక్కని యువతిని పెండ్లాడి, పట్టణంలోనే ఇల్లు కట్టుకొని, పిల్లాపాపలతో హాయిగా జీవించసాగాడు.

ఇక మైసూరు యువరాణిని వదిలిన బ్రహ్మరాక్షసుడు, నేరుగా కేరళ రాజ్యానికి పోయి, ట్రావన్ కూర్ యువరాణిని ఆవహించాడు. ట్రావన్ కూర్ రాజుగారు కూడా, పాపం తన బిడ్డను భూతం బారినుండి కాపాడుకునేందుకు అన్ని ప్రయత్నాలూ చేశారు. కానీ ఏదీ ఫలించలేదు. ఒక రోజున ఆయనకెవరో చెప్పారు - మైసూరు యువరాణిని సరిగ్గా ఇదేలాంటి భూతం పూనినప్పుడు, ఒక బ్రాహ్మణుడు ఆమెను చిటికెలో ఎలా స్వస్థపరిచాడో. వెంటనే ఆయన తన మిత్రుడైన మైసూరు రాజుకు ఒక ఉత్తరం రాశారు- తన

గుర్తుకొచ్చాయి. దాంతో అతను అష్టకష్టాలూ పడి, చివరికి మైసూరు రాజ్యం చేరుకున్నాడు. అక్కడొక పూటకూళ్లమ్మ ఇంట్లో బసచేసి ఆ రాజ్య విశేషాలేంటని అడిగితే ఆమె అన్నది - "ఏం చెప్పను. మా యువరాణి చక్కని చుక్క. ఆమెనేదో భూతం ఆవహించింది, దాన్ని ఎవ్వరూ వదిలించలేకపోయారు. తన కుమార్తెను భూతం బారి నుండి కాపాడినవారికి నిలువెత్తు ధనం ఇస్తానని రాజుగారు చాటించారుకూడాను" అని.

ఈ సంగతి వినగానే'మంచిరోజులొచ్చాయని' బ్రాహ్మణుడికి అర్థమైపోయింది. అతను వెంటనే రాజభవనానికి వెళ్లి, "ఆ భూతాన్ని వదిలించే శక్తి తనకున్నదని లోనికి కబురంపాడు. ఈ పేదవాడికి అంతటి శక్తి ఉంటుందని ఎవ్వరూ నమ్మలేదు; కానీ 'ప్రయత్నిస్తే తప్పేంట'ని రాజుగారు బ్రాహ్మణుడికి ప్రవేశం కల్పించారు.

అంత:పురాన్ని చేరుకోగానే, బ్రాహ్మణుడు తననక్కడ యువరాణితో వదిలి అందరినీ వెళ్లిపొమ్మన్నాడు. అందరూ గది బయట నిలబడ్డాక, బ్రాహ్మణుడు గది తలుపులు మూశాడు. ఆ వెంటనే బ్రహ్మరాక్షసుడు యువరాణి ద్వారా మాట్లాడటం మొదలుపెట్టాడు: "నీకోసమే ఇన్నాళ్లుగా ఎదురు చూస్తున్నాను. నీకిచ్చిన మాట ప్రకారం ఈ క్షణమే ఈమెను వదిలి వెళ్లిపోతాను. కానీ- నేను నీకు గతంలో





జీవితకాలమంతా నేను సంగీత రహస్యాల్ని సేకరించటంలోనే వెచ్చించాను తప్పిస్తే, వాటిని ఎవ్వరితోటీ పంచుకోలేదు; ఏ ఒక్కరికీ నేర్పలేదు. అందుకనే ఈ జన్మలో నేను రాక్షసుడినవ్వాల్సివచ్చింది. భగవంతుడు నాకిచ్చిన శిక్ష ఇది. నువ్వలా వెనక్కి తిరిగిచూస్తే అక్కడో చిన్న గుడి కనబడుతుంది. ఆ గుడిలో ఒక సంగీతకారుడు సన్నాయి వాయిస్తూంటాడు- రోజంతా! అతను వాయించినంత ఘోరంగా సన్నాయిని ఎవ్వరూ వాయించలేరు- అన్నీ అపశృతులే. ఆ శబ్దం నాకు కలిగించే వేదన అంతా ఇంత అని చెప్పలేను - నా చెవుల్లో కరిగిన సీసం పోసినంత బాధగా ఉంటుంది. నేను దాన్ని అస్సలు భరించలేకపోతున్నాను. అతను వాయించే స్వరాల్లో తప్పుగా ఉన్న స్వరం ప్రతి ఒక్కటీ నాలోంచి బాణం మాదిరి దూసుకుపోతున్నది. ఆ శబ్దాలకు నా శరీరం తూట్లుపడి జల్లెడ అయిపోయినంత బాధ కలుగుతున్నది. ఒళ్లంతా నొప్పులే నొప్పులు. ఇదిగనక ఇలాగే కొనసాగితే నాకు పిచ్చెక్కి నేను ఏవేవో చేయటం తథ్యం. రాక్షసుడిని గనుక నన్నునేను చంపుకోలేను కూడాను. మరి ఈ చెట్టును విడిచి పోనూ పోలేను - నన్ను ఈ చెట్టుకు కట్టేశారు. కనుక ఓ బ్రాహ్మణుడా, నువ్వు చాలా మంచివాడివి. నీకు పుణ్యం ఉంటుంది. నామీద దయ తలుచు. తీసుకెళ్లి దూరంగా కనబడే ఆ తోటలోకి చేర్చు. అక్కడ నేను కనీసం కొంచెం ప్రశాంతంగా గాలి

పిలుచుకోగలుగుతాను. అలా చేస్తే నా శక్తులు కూడా కొన్ని నాకు తిరిగి వస్తాయి. ఒకప్పుడు నీలాగే బ్రాహ్మణుడై, ఇప్పుడు నాలాగా రాక్షసుడైనవాడిని ఉద్దరించినందుకుగాను, నీకు బహు పుణ్యం లభిస్తుంది." అన్నాడు.




పేద బ్రాహ్మణుడు కరిగిపోయాడు. కానీ పేదరికం అతన్ని రాటుదేల్చింది. అతనన్నాడు -"సరే, నేను నీ కోరిక తీరుస్తాను. నిన్ను వేరే తోటకు చేరుస్తాను - అయితే దానివల్ల నాకేం ప్రయోజనం? నువ్వు బదులుగా నాకోసం ఏం చేస్తావు?" అని.

"నీ రుణం ఉంచుకోను. నీకు మేలు చేస్తాను. నాకీ ఒక్క సాయం చెయ్యి చాలు" అని ప్రాధేయపడ్డాడు బ్రహ్మరాక్షసుడు.





'సరే'నని బ్రాహ్మణుడు వాడిని బుజాలమీద ఎక్కించుకొని, గుడికి దూరంగా ఉన్న వేరే తోటలోకి తీసుకుపోయి వదిలాడు.

బ్రహ్మరాక్షసుడి కష్టాలు తీరాయి. సంతోషం వేసింది. దానితోపాటు, పోయిన కొన్ని శక్తులు కూడా తిరిగివచ్చాయి వాడికి. వాడు బ్రాహ్మణుడిని ఆశీర్వదించి, అన్నాడు -"నువ్వు పేదరికంతో బాధపడుతున్నావని నాకు తెలుసు. నేను చెప్పినట్లు చేయి - ఇక జన్మలో పేదరికం నిన్ను పీడించదు. ఇప్పుడు నేను స్వతంత్రుడిని- కనుక నేను పోయి, మైసూరు రాజ్యపు యువరాణిని ఆవహిస్తాను. నన్ను వదిలించటం కోసం రాజుగారు రకరకాల మాంత్రికుల్ని రప్పిస్తారు. కానీ నేను మాత్రం వాళ్లెవరికీ లొంగను. నువ్వు వచ్చాకగానీ నేను ఆమెను వదలను. తన కుమార్తెను పట్టిన భూతాన్ని వదిలించినందుకుగాను సంతోషించి మహారాజుగారు, జీవితాంతం నిల్చేంత సంపదను నీపైన కురిపిస్తారు. అయితే ఒక్క షరతు - ఆ తర్వాత నేను వెళ్లి వేరే ఎవరినైనా ఆవహించినప్పుడు, నువ్వు ఇక ఎన్నడూ అడ్డురాకూడదు. దీనికి విరుద్ధంగా ఏనాడైనా జరిగిందంటే నేను నిన్ను తినేస్తాను మరి, ఆలోచించుకో" అని.

బ్రాహ్మణుడు ఒప్పుకున్నాడు. ఆపైన అతను కాశీకి పోయి, గంగలో స్నానం చేసి, వెనక్కి తిరిగివస్తూండగా బ్రహ్మరాక్షసుడి మాటలు